


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

గురువారం 09 అక్టోబర్ 2025 పేజీలు 08


నామినేషన్ల ప్రక్రియ నిర్వహణలో

## అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**కన్నెపల్లిఅక్టోబర్ 08, సూర్య మేజర్ న్యూస్ :**

ఈ నెల 9వ తేదీ నుండి చేపట్టనున్న 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియ నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 9వ తేదీ నుండి చేపట్టనున్న నామినేషన్ల స్వీకరణ, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. మండల, జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికలను 2 విడతలలో నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 16 జెడ్ పి టి సి, 129 ఎం పి టి సి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ( మిగితా...2లో )

భూభారతి దరఖాస్తులను

## త్వరగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి భూభారతి దరఖాస్తుల పరిష్కారం పై డివిజన్ లోని మండలాల తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ( మిగితా...2లో )

## పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,అక్టోబర్ 08, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ కొరకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోతిరే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్



(రెవెన్యూ)డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండలం అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి సి.సి.ఐ.,మార్కెటింగ్,పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ, తూనికలు కొలతలు, విద్యుత్, అగ్నిమాపక శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులతో పత్తి కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ సంవత్సరం 3 లక్షల 34 ఎకరాలలో పత్తి పంట సాగు జరుగుతుందని, 38 లక్షల క్వింటాళ్ల పత్తి పంట దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని, కేంద్ర ప్రభుత్వం పత్తి పంటకు 8 వేల 110 రూపాయల మద్దతు ధరను ప్రకటించిందని తెలిపారు. రైతులు కిసాన్ కపాస్ యాప్ ద్వారా పత్తి పంటను విక్రయించుకునేందుకు స్లాట్ బుక్ చేసుకోవలసి ఉందని, వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి రైతుకు యాప్ వినియోగం, స్లాట్ బుకింగ్ పై అవగాహన కల్పించాలని తెలిపారు. ( మిగితా...2లో )

మీడియా సెంటర్ (ఎంసిఎంసి) ప్రారంభించిన

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**- ఎన్నికల వార్తలపై నిఘా పెట్టాలని సూచనలు**



**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

స్థానిక సంస్థల ఎన్నికలలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ, మీడియా మానిటరింగ్ సర్టిఫికేషన్ కమిటీ (ఎంసిఎంసి)ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం సాయంత్రం ప్రారంభించారు.జిల్లా కలెక్టరేట్‌లోని సమాచార శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన కలెక్టర్, అనంతరం అధికారులతో మాట్లాడుతూ, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రతి వార్తపై నిఘా ఉంచాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా వచ్చే వార్తలు లేదా ప్రచారాలు ఏవైనా గమనించిన వెంటనే వాటి వివరాలను సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని, వాస్తవాధారిత వార్తల ప్రచారంతో ప్రజల్లో విశ్వాసం పెంపొందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారం, అపోహలు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్,ఆర్డీవో రత్నకళ్యాణి, డీపీఆర్వో విష్ణువర్ధన్, డిపిఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికలను పకడ్బందీగా

## నిర్వహించాలి

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**




2లో

2వ సాధారణ పంచాయతీ ఎన్నికలను

## సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**బెల్లంపల్లి,అక్టోబర్ 08, సూర్య మేజర్ న్యూస్ :**

ఈ నెల 9వ తేదీ నుండి చేపట్టనున్న 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 9వ తేదీ నుండి చేపటనున్న నామినేషన్ల స్వీకరణ, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. ( మిగితా...2లో )

## కౌంటింగ్ కేంద్రంలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలి .. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రంలో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎం పి టి సి, జెడ్ పి టి సి స్థానాల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ లతో కలిసి సందర్శించి కౌంటింగ్ చేపట్టే గదులు, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎం పి టి సి, జెడ్ పి టి సి స్థానాల కౌంటింగ్ కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్నందున రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ గదులలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లాలో ఎం పి టి సి, జెడ్ పి టి సి స్థానాల ఎన్నికలు 2 విడతలుగా నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల అనంతరం వ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలలో పూర్తి బందోబస్తుతో భద్రపరచడం జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా తమ ఓటును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహ విద్యార్థులకు

## మెరుగైన విద్య అందించాలి

**- ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,అక్టోబర్ 08 , సూర్య మేజర్ న్యూస్ :**



ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. మిగితా..2లో

# నామినేషన్ల ప్రక్రియ నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**



ఈ నెల 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మొదటి విడత ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, 12వ తేదీన నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటయ్యే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా, 13వ తేదీన అప్పీళ్ళ స్వీకరణ, 14వ తేదీన అప్పీళ్ళ పరిష్కరణ, 15వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థిత్వం ఉపసంహరణ, 3 గంటల తర్వాత పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ, 23వ తేదీన పోలింగ్, నవంబర్ 11వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతాయని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో నిబంధనలను పాటించాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ఫారములు, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రచార సంబంధించిన అనుమతులు నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సి.సి. కెమెరాలు, గోడ గడియారాలు, ఓటర్ల జాబితా నిర్వహణ సక్రమంగా ఉండాలని, నామినేషన్ల సమయంలో వీడియోగ్రఫీ ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ సమయంలో అభ్యర్థులు సమర్పించవలసిన అపిడవిట్లు, ధ్రువపత్రాలు, ఇతర ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో జరగనున్న ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించాలని, నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ,మండల తహసిల్దార్ రామచందర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

## - రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, పోలీస్ అధికారులు, ఎన్నికల అధికారులు, జిల్లా పరిషత్, పంచాయతీ శాఖల అధికారులతో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో భాగంగా ఈ నెల 9వ తేదీన జెడ్ పి టి సి, ఎం పి టి సి స్థానాల మొదటి విడత ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్ల స్వీకరణ కొరకు బందోబస్తు, అధికారులు, సిబ్బంది నియామకం ఇతర ఎన్నికల అంశాలకు సంబంధించి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. జెడ్.పి.టి.సి., ఎం.పి.టి.సి. ఎన్నికలు ప్రతి జిల్లాలో రెండు విడతలలో నిర్వహించడం జరుగుతుందని, నామినేషన్ల స్వీకరణలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణ సజావుగా చేపట్టాలని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లు జిల్లా హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండి నామినేషన్ ప్రక్రియ సమీక్షించాలని తెలిపారు.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో అక్టోబర్ 23వ తేదీన నిర్వహించు మొదటి విడత ఎన్నికలలో 9 జెడ్.పి.టి.సి., 62 ఎం.పి.టి.సి. స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈనెల 9వ తేదీన నామినేషన్ల స్వీకరణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ అందించడం జరిగిందని, ఎన్నికల నిర్వహణలో వివిధ విభాగాలకు సంబంధించిన నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది, పోలీసు శాఖ అధికారులు సరిపడా అందుబాటులో ఉన్నారని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వన్య ప్రాణులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

## - డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్

**కాసిపేట, అక్టోబర్ 8,సూర్య మేజర్ న్యూస్ :** జాతీయ వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా బుధవారం ముత్యంపల్లి సెక్షన్ పరిధిలోని మల్కపల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు వన్య ప్రాణుల ఆవశ్యకత గురించి ముత్యంపల్లి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాతీయ వన్యప్రాణుల వారం అక్టోబర్ 2నుండి8 వరకు నిర్వహిస్తామని,ఈ సంవత్సరం వన్యప్రాణుల యొక్క వారం ఇతివృతం "మనిషి- వన్యప్రాణుల సహజీవనం" మానవులు మరియు వన్యప్రాణుల మధ్య పరస్పర చర్యలను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. మానవులకి వన్యప్రాణులకు మధ్య పెరుగుతున్న సంఘర్షణ నుండి సహజీవనం వైపు దృష్టి మరలచేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ,విద్యార్థి దశ నుండే పర్యావరణంపై, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులకు వన్యప్రాణుల ఆవశ్యకతకు సంబంధించిన వీడియోలను చూపించారు.కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు హరినాయక్,శంకర్,బీట్ ఆఫీసర్ శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.



# పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

జిల్లాలో నవంబర్ మొదటి వారంలో పత్తి కొనుగోలు చేపట్టడం జరుగుతుందని, జిన్నింగ్ మిల్లులలో ఏమైనా మరమ్మత్తులు ఉన్నట్లయితే




సమయంలోగా పూర్తి చేసుకుని కొనుగోలుకు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు నాణ్యమైన విద్యుత్ అందించాలని, జిన్నింగ్ మిల్లులలో ఎలాంటి అగ్ని ప్రమాదాలకు అవకాశం లేకుండా అగ్నిమాపక శాఖ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. తూనికలు కొలతల శాఖ అధికారులు జిన్నింగ్ మిల్లులలో ఎలక్ట్రానిక్ తూకాన్ని తనిఖీ చేయాలని, పత్తి నిల్వలు పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిన్నింగ్ మిల్లులలో రైతులకు అవసరమైన త్రాగునీరు, నీడ కల్పించాలని, జిల్లాలో 24 జిన్నింగ్ మిల్లుల ద్వారా పత్తి కొనుగోలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారులకు విక్రయించకుండా సి.సి.ఐ. కేంద్రాలలో విక్రయించి కనీస మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ అధికారి అశ్వక్ అహ్మద్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, విద్యుత్ శాఖ ఎస్. ఈ. శేషరావు, జిల్లా రవాణా శాఖ అధికారి రామ్ చందర్, సంబంధిత శాఖల అధికారులు, సి.సి.ఐ. అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి

## - ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

**మొదటి పేజీ తరువాయి...**

బుధవారం కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలు (బాలికలు, బాలురు), కాగజనగర్ గిరిజన ఆశ్రమ పాఠశాలలు (బాలికలు,బాలురు) లను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనం అంశాలను పరిశీలించి సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజు మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. వర్షాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వసతి గృహ పరిసరాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతిరోజు వంటశాల, స్టోర్ రూమ్, త్రాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించి, సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు తమ పిరియడ్ సమయానికి స్టాఫ్ రూమ్ లో కాలక్షేపం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సమయపాలనలో నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**మొదటి పేజీ తరువాయి...**



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి గ్రామసభలలో అందిన ప్రతి దరఖాస్తును రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే విధంగా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. పేరు, తండ్రి పేరు, ఇంటిపేరు, విస్తీర్ణం, విరాసత్ పట్టా మార్పిడి, డిజిటల్ సంతకం కొరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తు సమర్పించిన వారు మోకాపై సాగు చేస్తున్నారా అనే విషయాన్ని రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ధారించుకోవాలని, దరఖాస్తులను పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. అనంతరం మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తుల వివరాలపై సమీక్షించారు.
ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

మండల, జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికలను 2 విడతలలో నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 16 జెడ్ పి టి సి, 129 ఎం పి టి సి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఈ నెల 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మొదటి విడత ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, 12వ తేదీన నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటయే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా, 13వ తేదీన అప్పీళ్ళ స్వీకరణ, 14వ తేదీన అప్పీళ్ళ పరిష్కరణ, 15వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థిత్వం ఉపసంహరణ, 3 గంటల తరువాత పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ, 23వ తేదీన పోలింగ్, నవంబర్ 11వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతాయని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో నిబంధనలను పాటించాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ఫారములు, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రచార



సంబంధించిన అనుమతులు నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సి.సి. కెమెరాలు, గోడ గడియారాలు, ఓటర్ల జాబితా నిర్వహణ సక్రమంగా ఉండాలని, నామినేషన్ల సమయంలో వీడియోగ్రఫీ ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ సమయంలో అభ్యర్థులు సమర్పించవలసిన అపిడవిట్లు, ధ్రువపత్రాలు, ఇతర ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న పాఠశాల భవనపనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడంతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో పలువురి చేరిక

**కాగజ్నగర్, అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్ నగర్ మండల అరెగూడ గ్రామానికి చెందిన నాయకులు బుధవారం రోజు కాగజ్నగర్ పట్టణంలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ నివాసంలో ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పలువురిని పార్టీలోకి



ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాయకత్వంలో సిర్పూర్ నియోజక వర్గం అభివృద్ధి సాధ్యం అని వారు అన్నారు. అందుకే నేడు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ నియోజక వర్గంలో పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చెయ్యాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో వోల్వో శిక్షణ

**శ్రీరాంపూర్, అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో వోల్వో డంప్ ట్రక్కు ఆపరేటర్ కొరకై పదవ తరగతి ఉత్తీర్ణులై, హెవీ గూడ్స్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి, నిరుద్యోగ యువకులైన సింగరేణి ఉద్యోగుల పిల్లలు, మాజీ ఉద్యోగుల పిల్లలు, పరిసర గ్రామాల ప్రజలు, భూ నిర్వాసితుల కోసం ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. దీనికి కావలసిన అర్హతలు, విధివిధానాలు ఒక త్రైమాసికానికి ఒక బ్యాచ్‌కి 60 మంది చొప్పున ట్రైనింగ్ ఇవ్వడం జరుగు



తుందని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. సింగరేణి పరిసర గ్రామాల నిరుద్యోగం యువకులు పదవ తరగతి ఉత్తీర్ణులై 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వయసు కలిగి ఉండవలెను. ఎంపికలో పదవ తరగతి ఉత్తీర్ణులైన సంవత్సరం, మెరిట్ పరిగణలోకి తీసుకోవడం జరుగుతుంది, అలాగే ఎస్సీ/ఎస్టీ వారికి రూల్ ఆఫ్ రిజర్వేషన్, వయస్సు మినహాయింపు ఉంటుంది.

### ఎంపిక కాబడిన వారు చేయవలసినవి


1) ఏదైనా గాయం/అపాయం జరిగినచో తమదే బాధ్యత అని అలాగే శిక్షణ పూర్తయిన తర్వాత కంపెనీలో ఉద్యోగంగా కొరకు అడగనని బాండ్ పేపర్ ఇవ్వవలసి ఉంటుంది, 2) ట్రైనింగ్ కు అనుమతించుట కొరకు సివిల్ అసిఇస్టెంట్లు సర్జన్ ర్యాంకుకు తక్కువ కాకుండా ఎవరైనా మెడికల్ ఆఫీసర్ జారీ చేసిన శారీరక దృఢత్వ పరీక్ష సర్టిఫికెట్. 3) మెడికల్ ఫిట్గా ఉన్న వారికి మాత్రమే వోల్వో డంప్ ట్రక్కు ఆపరేటర్ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. 4) శిక్షణకు ఎంపికైన వారికి ఎటువంటి స్టైఫండ్ కానీ భృతి కానీ ఇవ్వడం జరగదు. శిక్షణ పూర్తిగా వారి యొక్క సొంత పూచికత్తు మీదనే ఆధారపడి ఉంటుంది. అలాగే దానికి సంబంధించి రాతపూర్వకమైన అంగీకార పత్రం సమర్పించ వలసి ఉంటుంది. 5) ఈ వోల్వో డంప్ ట్రక్కు ఆపరేటర్ ట్రైనింగ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యము హెవీ గూడ్స్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన పరిసర గ్రామాల నిరుద్యోగ యువకుల యొక్క స్కిల్ డెవలప్మెంట్ చేసి తద్వారా కంపెనీలో అవుట్ సోర్సింగ్ పనులు నిర్వహించే సంస్థల వద్ద ఉద్యోగం పొందే అవకాశం కొరకు శిక్షణ6) ఈ శిక్షణ అనేది బ్యాచ్‌ల వారీగా సుశిక్షితులైన శిక్షకుల పర్యవేక్షణలో ఉంటుంది. 7) శిక్షణ పూర్తి అయిన తర్వాత ఆయా ఎంవిటిసి ల ద్వారా సర్టిఫికెట్ అంద జేయడం జరుగుతుంది.

8) పూర్తి చేసిన దరఖాస్తులను తేదీ 10 అక్టోబర్ 2025 లోగా సంబంధిత ఎంవిటిసి లలో అంద చేయవలసి ఉంటుంది. ఈ సదవకాశాన్ని సింగరేణి ఉద్యోగుల పిల్లలు, మాజీ ఉద్యోగుల పిల్లలు, పరిసర గ్రామాల ప్రజలు భూ నిర్వాసితులైనా నిరుద్యోగ యువకులు సద్వి నియోగం చేసుకోగలరని కోరడమైనది.

## రెండవ సాధారణ ఎన్నికల శిక్షణ కార్యక్రమం

**చింతలమానేపల్లి, అక్టోబర్ 8, సూర్యా మేజర్ న్యూస్:**

మండలంలోని రుద్రాపూర్ రైతువేదికలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ, మండల ప్రాదేశిక, జిల్లా ప్రాదేశిక ల 2025 రెండవ సాధారణ ఎన్నికల కొరకు ఎంపీడీవో సుధాకర్ రెడ్డి పిఓ, ఏపీఓల తో బుధవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఉన్నత అధికారులు, ఎంఈఓ జయరాజ్, పలు ప్రభుత్వ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## బుద్ధుడు, బాబాసాహెబ్ చూపిన మార్గంలో నడవాలి

### సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్ధార్థ

**వాంకిడి, అక్టోబర్ 8 (సూర్య మేజర్ న్యూస్):**

తథాగత గౌతమ బుద్ధుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన జ్ఞానమార్గంలో నడవాలని, ఆ మార్గం ద్వారా తమ జీవితాల్లో వెలుగు నింపుకోవాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సిద్ధార్థ రామ్మూర్తి, నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం స్వామి పిలుపునిచ్చారు. మంగళ వారం రాత్రి వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో నిర్వహించిన 34వ వర్ష వాస్ బౌద్ధుల పండుగ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడారు. సిద్ధార్థ మాట్లాడుతూ, గత మూడు నెలలుగా విహార్‌లో బౌద్ధ గురు భిక్షువు భరద్వాజ్ ఆధ్వర్యంలో జరిగిన బుద్ధ అండ్ హిస్ దమ్మ గ్రంథ ప్రబోధన కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతో జ్ఞానం అందిందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను నెర వేర్చడానికి ప్రతి ఒక్కరూ బాబాసాహెబ్‌ను ఆదర్శంగా తీసుకొని బాగా చదువుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన వాంకిడిలో బౌద్ధిజం, అంబేద్కరిజం బలంగా పాతుకు పోయాయని, ఇక్కడి బహుజనులు దక్షిణ తెలంగాణకు ఆదర్శంగా నిలవాలని అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా రాష్ట్ర బొగ్గు గనులు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కూడా హాజరు కావాల్సి ఉన్నప్పటికీ అత్యవసర పనుల కారణంగా రాలేకపోయారని, అయితే ఆయన పంపిన సందేశాన్ని సభలో స్క్రీన్‌పై ప్రదర్శించారని సిద్ధార్థ తెలిపారు. బుద్ధుడు, అంబేద్కర్‌లకు ఘన నివాళులు అర్పించారు. కార్య క్రమంలో నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రవీందర్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సిద్ధార్థ రామ్మూర్తి, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, లక్ష్మణ సేవా సదన్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ గాదె అవినాష్, భారతీయ బౌద్ధ మహాసభ అధ్యక్షులు దుర్గం దుర్గాజీ, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, ఆర్య కటిక సంఘం జిల్లా అధ్యక్షులు జమాల్‌పూరి సుధాకర్, బంజారి సంఘం నాయకులు దీపక్ ముండే, బౌద్ధ సమాజ అధ్యక్షులు శ్యామరావు లహుజీ, దర్గే రాజేశ్వర్ ఉప్రే, సమాజ్ క్రాంతి ఆగాడి జిల్లా అధ్యక్షులు దుర్గం తిరుపతి, అంబేద్కర్ సంఘం కార్యదర్శులు రోషన్, ఉప్రే, ప్రతాప్ రాంటికే, ఉపాధ్యక్షుడు శ్యామ్‌రావు దొండుజి, దుర్గ బలవంత్ ఉప్రే, సిద్ధార్థ యువజన సంఘం అధ్యక్షుడు దుర్గం దీపక్, కొయ్యల మహేష్, నాయకులు రమేష్, మనోజ్, విట్టల్, రమాబాయి మహిళా మండలి సభ్యులు మరియు మహిళలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌కు వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి

**ముథోల్,08అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని ముథోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వయ సమితి సభ్యులు డాక్టర్ పడకంటి రమాదేవి అన్నారు. బుధవారం మండలంలోని తరోడ గ్రామంలో బిఆర్ఎస్



పార్టీ కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ నెరవేర్చనందుకు బాకీ కార్డులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ అమాయక ప్రజలను మాయ మాటలు చెప్పి అధికారాన్ని కైవసం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలు అంటూ 420 హామీలను ఇచ్చి ప్రజలను మభ్య పెడుతుందని మండిపడ్డారు. దీంతో స్థానిక సంస్థ ఎన్నికల్లో భాగంగా ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తెలియజేస్తూ బీఆర్ఎస్ పార్టీ సత్తను చాటాలని పిలుపునిచ్చారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బండారి గంగాధర్, అశోక్, ఎస్ కే బాబు, గణపతి జాదవ్, భూమారెడ్డి, గంగారెడ్డి, విట్టల్, సాయి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల డిమాండ్లు పరిష్కరించాలి

**నెన్నెల, సూర్య మేజర్ న్యూస్**

ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించి తమ కుటుంబాలను ఆదుకోవాలని ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం తాసిల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు హబీబ్



పాషా మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఆటో డ్రైవర్ వృత్తి పై ఆధారపడి జీవనం సాగిస్తున్నామని ప్రస్తుతం ఉచిత బస్సు పథకం రావడంతో గిరాకీ పూర్తిగా తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకానికి తాము వ్యతిరేకం కాదని మమ్మల్ని కూడా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉందని ఈ సందర్భంగా వాళ్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో దాదాపుగా 89 మంది ఆటో డ్రైవర్లు కుటుంబ పోషణ భారమై ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందా చెందారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలైన 12 వేల రూపాయల జీవన భృతి నెలనెలా అందించి ఆటోలకు రుణ సాయం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం హామీ ఇచ్చి ఇప్పటికి దాదాపు 19 నెలల గడుస్తున్న ప్రభుత్వ స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## కలెక్టర్ భవనంలోని కార్యాయాలలో తాత్కాలిక మార్పులు

### – జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**



ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ భవనం 11.09.2025 నాడు భారీ వర్షాల కారణంగా పాక్షికంగా కూలిపోయిన ఘటనలో ఉద్యోగులు , ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉండటంతో, తాత్కాలికంగా కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో ఉన్న కొన్ని ముఖ్యమైన శాఖల కార్యాలయాలను ఇతర భవనాలకు తరలించినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. తరలించిన కార్యాలయాల వివరాలు 1. జిల్లా కలెక్టర్ కార్యాలయంపాత కలెక్టరేట్ కాంప్లెక్స్, ఆదిలాబాద్2. అదనపు కలెక్టర్ (రెవిన్యూ) & అదనపు కలెక్టర్ (ఎల్బీ) పెన్ గంగ భవన్, ఇరిగేషన్ శాఖ భవనం, జిల్లా పరిషత్ కార్యాలయం ఎదురుగా3. కలెక్టరేట్ విభాగాల కార్యాలయాలు (ఏ ఒ నుండి ఏచ్ వరకు) పెన్ గంగ భవన్, జిల్లా పరిషత్ కార్యాలయం ఎదురుగా4. జిల్లా ట్రెజరీ కార్యాలయం పాత కలెక్టరేట్, ఆదిలాబాద్ 5. జిల్లా ప్రజాసంబంధాల కార్యాలయం (డీపీఆరో)పాత కలెక్టరేట్, ఆదిలాబాద్ 6. అసిస్టెంట్ డైరెక్టర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయంపాత కలెక్టరేట్, ఆదిలాబాద్ 7. రెవెన్యూ డివిజనల్ కార్యాలయం కలెక్టరేట్ లోని జిల్లా సబ్ జైలు ప్రాంగణం, పాత కలెక్టరేట్8. తహశీల్దార్ (అర్బన్) కార్యాలయం జిల్లా పరిషత్ కార్యాలయం, ఆదిలాబాద్ 9. జిల్లా పౌర సరఫరాల కార్యాలయంరోడ్లు మరియు భవనాల (ఆర్ & బి) శాఖ కార్యాలయంపాత కలెక్టరేట్ కాంప్లెక్స్10. ఎస్బిఐ బ్రాంచ్, పాత కలెక్టరేట్ లోకి మార్చడం జరిగిందని ప్రజలు గమనించాలని కలెక్టర్ తెలిపారు.

# ఓటరే లేదు ప్రతిసారి సర్పంచ్ వాళ్లే...



- ఆధిపత్య ఒకే సామాజిక వర్గానికి చెందిన వాళ్లే ఎక్కువసార్లు సర్పంచులు...
- ఎస్సీలు, బీసీలు, ఓసీలు ఉన్న గ్రామంలో ఎస్టి రిజర్వేషన్...
- ఇప్పుడు కాదు దశాబ్దాలుగా కొనసాగుతుంది
- ఎన్నో ఏళ్ల క్రితం ఈ గ్రామంలో ఆదివాసి పల్లెలు ఉండేవి అవి వెళ్లి సంవత్సరాలు గడుస్తున్న ఈ గ్రామం ఏజెన్సీలోనే

**తలమడుగు అక్టోబర్ 8 సూర్య మేజర న్యూస్:**

ఓ గ్రామంలో ఒక్క ఓటు కూడా ఆ సామాజిక వర్గాలకు చెందినది లేక పోయినప్పటికీ దశాబ్దాలుగా ఆ గ్రామంలో అదే రిజర్వేషన్ కొనసాగడంపై స్థానికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గత 50 ఏళ్లకు పైగా నుంచి అదే రిజర్వేషన్ రావడం వల్ల అక్కడ పరిపాలన కుంటు పడుతుంది ప్రజా సంక్షేమ పథకాలు స్థానికులకు అందకుండా సరైన రీతిలో అభివృద్ధికి నోచుకోలేని పరిస్థితి ఆ గ్రామంలో నెలకొంటుంది. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. స్థానికులు కూడా మా గ్రామంలో జనాభా దామాషా ప్రకారం మేమే ఎక్కువ ఉన్నామని మాకు రిజర్వేషన్ వస్తుంది అని ఆశపడ్డారు కానీ వారికి కూడా తెలుసు మాది ఏజెన్సీలో ఉండడం వల్ల మాకు ఆ రిజర్వేషన్ కు అనరుహులమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే అక్కడ ఎప్పుడు రిజర్వేషన్ వచ్చేవారికి ఒక్క ఓటు కూడా ఆ గ్రామంలో ఉండదు కానీ ప్రతిసారి అదే రిజర్వేషన్ వస్తూ ఉంటాయి. అది ఎక్కడో కాదు అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం రుయ్యాడి గ్రామానికి గత 50 సంవత్సరాలకు పైగా ఏజెన్సీ ప్రాంతంగా కొనసాగడం వల్ల ఇప్పటివరకు డైరెక్ట్ సర్పంచ్ గా ఎస్సీ, బిసి, ఓసి వర్గాల ప్రజలు పోటీ చేయడానికి వీలే లేదు. గతంలో ఈ గ్రామపంచాయతీకి పక్కనున్న మూడు ఆదివాసి గ్రామాలు సకినాపూర్, నడింపల్లె, కడపల్లె ఉండడం వల్ల ఏజెన్సీగా ఇవ్వడం జరిగింది. గత కొన్ని సంవత్సరాల కిందటే ఈ గ్రామపంచాయతీలో ఉన్నటువంటి ఆ మూడు ఆదివాసీగూడలు పక్క గ్రామ పంచాయతీకి అర్లిలో విలీనం కావడం జరిగింది. ఆ పక్క గ్రామపంచాయతీలో విలీన మైనటువంటి మూడు పల్లెలు తప్ప ఈ గ్రామంలో ఒక్క ఓటరు కూడా ఎస్టీ సభ్యుడు లేకపోవడంతో అప్పుడే జనరల్ విలేజ్ అవుతుందని చాలామంది ఆశపడ్డారు. కానీ అక్కడ అధికారులు మళ్లీ ఆ గ్రామపంచాయతీని కూడా జనరల్ విలేజ్ గా ప్రకటించకుండా ఇప్పటికీ అది ఏజెన్సీగానే కొనసాగుతుంది. దీనివల్ల అక్కడ ఉన్న స్థానికులు సర్పంచ్ ఎన్నికలకు నోచుకోలేకపోతున్నారు.

## అధికారుల తప్పుడు సర్వేనే దీనికి కారణమా...?

గత కొన్ని సంవత్సరాల కిందటే ఈ గ్రామానికి ఆనుకొని ఉన్న మూడు ఆదివాసి గ్రామాలు అర్లీ గ్రామపంచాయతీకి విలీనం కావడం జరిగింది. వెంటనే ఈ గ్రామం ఏజెన్సీ నుంచి జనరల్ విలేజ్ గా అవ్వాల్సి ఉంది. ఎందుకంటే ఈ గ్రామంలో ఒక్క ఓటరు కూడా ఎస్టీ వాళ్లు లేకపోవడం కానీ అప్పటి అధికారులు నిర్దిష్టమైన సర్వేలు చేపట్టకపోవడం వల్ల ఆ గ్రామంలో ఇంకా ఎస్టీలే ఉన్నారని భావించారో ఏమో ఇప్పటివరకు ఆ గ్రామం ఏజెన్సీ లోనే ఉండి ఎస్టీ రిజర్వేషన్ ప్రతిసారి వస్తూ ఉంది కానీ ఆ గ్రామంలో బీసీలు ఎస్సీలు ఓసీ వర్గాల ప్రజలు జీవనం సాగిస్తూ ఉంటారు. అంతకుముందు అప్పటినుంచి అప్పటినుంచి ఆ గ్రామంలో బీసీలు గానీ ఎస్సీలు గానీ సర్పంచ్ అయినా దాకలే లేవు.

## ఎక్కువ సార్లు సర్పంచ్ అయింది వారే...

ఈ గ్రామంలో 10 వార్డులు ఉన్నప్పటికీ 5 వార్డులు జనరల్ గా 5 వార్డులు ఎస్టీకి రిజర్వ్ చేయడం జరుగుతుంది. కానీ ఈ గ్రామంలో ఎస్టీలు లేకపోవడం వల్ల ఆ ఐదు వార్డుల్లో ఉన్న సభ్యులకు సర్పంచ్ ఎన్నికలే జరగవు వారు ఓటే వేయరు. ఒక్కొక్కరికి 40 ఏళ్లు వచ్చిన వాళ్ళు కూడా ఇప్పటివరకు సర్పంచ్ ఎన్నికలకు ఓటు వేయను సభ్యులు కూడా ఉన్నారంటే ఈ విషయం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. రాజ్యాంగబద్ధంగా ప్రతి ఒక్కరు ఓటు హక్కుని ఉపయోగించుకోవాలని అధికార యంత్రాంగం ఇటు ప్రజాప్రతినిధులు చెప్పినా కూడా ఇక్కడ ఉపయోగించుకునే అవకాశం లేకపోవడం వారి ఓటు హక్కును తుంగలో తొక్కిస్తున్నారు అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణంగా కనిపిస్తోంది. మిగతా వార్డుల్లో జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన వారిలో ఒకరిని సర్పంచ్ గా నిర్ణయించుకుంటారు. ఇప్పటివరకు అక్కడ ఆధిపత్య ఒకే సామాజిక వర్గానికి చెందిన వారే సర్పంచ్ అవ్వడం గమనార్హం. ఒకసారి సర్పంచ్ గా ఉన్న అభ్యర్థికి డిసిసిబి చైర్మన్ పదవి రావడంతో అప్పుడు ఉన్న ఉపసర్పంచ్ బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి మిగతా రోజులు ఇన్చార్జ్ సర్పంచ్ గా కొనసాగడం జరిగింది. మరియు ఒకేసారి ఇంత ఏజెన్సీ ప్రాంతమైన ఎస్టి రిజర్వేషన్ ఉన్నప్పటికీ ఒక్కసారి మాత్రమే ఎస్టీ సర్పంచ్ అవ్వడం ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది. మిగతా వారు ఎవరైతే ఉన్నారో ఎస్సీలు గాని బీసీలు గాని పూర్తిస్థాయిలో సర్పంచ్ పదవిని అనుభవించిన దాఖలే లేవు. ఏది ఏమైనాప్పటికీ ఏజెన్సీ ప్రాంతంగా ఉండడం వల్ల కొన్ని డబ్బున్న వర్గాలకు మాత్రమే సర్పంచ్ పదవి ఎక్కువసార్లు రావడం వల్ల మిగతా వారికి ఆ పదవి అందని ద్రాక్ష లాగా పండులాగా మిగిలిపోతా ఉంది. మాకు సర్పంచ్ పదవి రాలేకపోతుందని స్థానిక యువకులు కూడా రాజకీయాల్లోకి రాలేని పరిస్థితి నెలకొంటుంది. ఇకనైనా అధికారులు స్పందించి ఇది ఏదైతే ఏజెన్సీ ప్రాంతంగా ఉందో దానిని నిర్దిష్టమైన సర్వే నిర్వహించి జనావధామాశ ప్రకారం స్థానికంగా ఉన్న ప్రజలకు రొటేషన్ పద్ధతి ద్వారా రిజర్వేషన్లు కల్పిస్తూ ఉంటే ప్రతి ఒక్క వర్గాలకు కూడా సర్పంచ్ పదవి సాధించుకునే అవకాశం నెలకొంటుంది. మరి అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారో లేదో వేచి చూడాల్సిందే.

## మా గ్రామం అభివృద్ధికి నోచుకోలేక పోతుంది...
### నక్క ధనుంజయ్ గ్రామవాసి



మా గ్రామంలో కొన్ని సంవత్సరాల కింద సఖినాపూర్, నడింపల్లె, కడపల్లె గ్రామాలు మాకు ఆనుకొని ఉండడం జరిగింది అప్పుడు మా గ్రామాన్ని ఏజెన్సీగా ప్రకటించడం జరిగింది. గత కొన్ని సంవత్సరాల కిందటనే ఈ గ్రామాలు పక్కా అర్లి గ్రామానికి విలీనం కావడం జరిగింది. మా గ్రామంలో ఒక్క ఓటు కూడా ఎస్టీధి లేకపోవడం అప్పటినుంచి ఇప్పటివరకు అదే రిజర్వేషన్ కొనసాగించడం వల్ల అభివృద్ధికి నోచుకోలేక పోతుంది. స్థానికంగా ఉన్న ఎస్సీ బీసీ ఓసి ప్రజలకు కావలసిన సర్పంచ్ ఎన్నికలకు రిజర్వేషన్లు అనుకూలంగా అధికారులు అమలు చేయాలని మా గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకుంటామని అన్నారు.

## 40 ఏళ్లు సర్పంచ్ ఎన్నికలకు ఒకసారి కూడా ఓటేయలేదు...
### జువ్వక నరసింహులు గ్రామవాసి



మా గ్రామం 40 ఏళ్లకు పైగా ఏజెన్సీ ప్రాంతంగానే ఇప్పటికి కొనసాగుతూనే ఉంది. ఇప్పటివరకు సర్పంచ్ ఎన్నికలకు నేను ఓటే వేయలేదు మా గ్రామంలో 5 ఎస్టి రిజర్వేషన్లు ఐదు జనరల్ వస్తూ ఉంటాయి. ఎస్టీ రిజర్వేషన్లు మా ఓటు ఉంటే అసలు ఓటే వెయ్యలేని పరిస్థితి ఇక్కడ నెలకొంటుంది. ఇప్పుడు మా గ్రామంలో ఎవరు ఎస్టీలు లేకున్నా అదే రిజర్వేషన్ రావడం వల్ల మా సర్పంచ్ అవుతానన్న ఆశలు నిరాశ గానే మిగిలిపోతున్నాయి. మాది ఏజెన్సీ ప్రాంతంగా తొలగించాలంటే పార్లమెంటు వరకు వెళ్లాలని మా గ్రామంలో మా చుట్టుపక్కల అసత్య ప్రచారాలు చేస్తూనే ఉంటారని స్థానిక సంస్థలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ చూసుకుంటారని మా గ్రామాన్ని జిల్లా కలెక్టర్ దృష్టిసారించి సర్వేలు చేపట్టి మా గ్రామంలోని వాస్తవంగా ఉన్న ప్రజలకు సర్పంచ్ రిజర్వేషన్ కల్పిస్తే బాగుంటుందని ఇప్పటికైతే మా గ్రామంలో ఉన్నటువంటి ఎస్సీ, బిసి ఓసి ప్రజలకు తాత్కాలిక రిజర్వేషన్ను కల్పిస్తూ మా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడానికి కృషి చేయాలని కోరుకుంటున్నాము.

## చిన్న పల్లెటూర్ల వల్ల మాది ఏజెన్సీ అయింది...
### బొజ్జ ప్రవీణ్ గ్రామవాసి



మా గ్రామంలో జనాభా ప్రాతిపదికన చూస్తూ ఉంటే అసలు ఎస్టీలే ఉండరు ఇక్కడ ఉండేది మొత్తం బిసి ఎస్సి ఓసి లు మాత్రమే వారికి అనుకూలంగా సర్పంచ్ రిజర్వేషన్ రావాలి కానీ ఏజెన్సీ ప్రాంతంగా ఉండడం వల్ల ఎస్టీ రిజర్వేషన్ ప్రతిసారి రావడం వల్ల స్థానికంగా ఎక్కువ శాతం ఉన్న బీసీలు నష్టపోతున్నారని మా దగ్గర ఎస్టీలు ఉంటే ఈ ఏజెన్సీ రిజర్వేషన్ ని అడ్డుకునే వాళ్లం కాదని మా దగ్గర ఒక్కరు కూడా లేకున్నా ఇదే రిజర్వేషన్ ఉండటం వాస్తవ రూపంలో ఉన్నటువంటి మా సామాజిక వర్గాలకు ఏజెన్సీ ప్రాంతం ఉండడం వల్ల ప్రతిసారి సర్పంచ్ గా నోచుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చెందుతున్నాం. ఇప్పటికైనా కలెక్టర్ దృష్టిసారించి సరియైన రీతిలో మా గ్రామంలో నిర్దిష్టమైన సర్వేలు చేపట్టి అధిక శాతం ఉన్నటువంటి వర్గాలకు రిజర్వేషన్ కల్పించి మా గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే విధంగా కృషి చేయాలని కోరుతున్నాము.

## ఏజెన్సీ వల్ల యువత ముందుకు రావడం లేదు...
### కత్తెర్ల లక్ష్మణ్ గ్రామవాసి



మా గ్రామంలో అధికంగా బీసీలు ఎస్సీలు ఓసి లు ఉన్నప్పటికీ మా గ్రామాన్ని ఏజెన్సీ ప్రాంతంగా కొనసాగిస్తూనే ఉన్నారు దానివల్ల మా గ్రామంలో ఉన్న యువకులు రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్న సర్పంచ్ ఎన్నికలకు మాత్రం వారు దూరంగానే ఉండే పరిస్థితి ఇక్కడ నెలకొంటుంది. ఎస్టీలే లేకున్నా ఎస్టీ రిజర్వేషన్ వల్ల స్థానికంగా ఉన్న ఎస్సీ, బిసి ఓసి ప్రజలకు అన్యాయం జరుగుతుందని మా గ్రామం ఏజెన్సీ ప్రాంతంగా ఉన్నదాన్ని ఎస్టీలు ఎక్కువైతే ఎక్కడున్నారో దాన్ని ఏజెన్సీగా ప్రకటించి మా గ్రామాన్ని జనరల్ గా ప్రకటించడం వల్ల అటు ఎస్టీలకు లాభం అవుతుంది ఇటు మా గ్రామంలో ఉన్న అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేకూరుతుందని అని అన్నారు. జిల్లా అధికార యంత్రాంగం దృష్టి సారించి రానున్న సర్పంచ్ ఎన్నికల్లోనే మాకు రిజర్వేషన్లు కల్పించి స్థానికంగా ఉన్న వాళ్లకే సర్పంచ్ పదవి వచ్చేలా రిజర్వేషన్ను తీసుకురావాలని కోరారు.

---

## నీట్ ఫలితాల్లో ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం

**జన్నారం, అక్టోబర్ 08, సూర్య మేజర్ న్యూస్ :**

ఇటీవల వెలువడిన నీట్ ఫలితాల్లో ఎంబీబీఎస్ సీటు సాధించిన జన్నారం మండలం కామన్ పల్లి గ్రామానికి చెందిన సులువ అభినయ ను బుధవారం జన్నారం మండల కేంద్రంలో గల జయరాణి పాఠశాల లో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీరాముల మధు శాలువాతో




ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీరాముల మధు మాట్లాడుతూ ఈ పాఠశాలలో సులువ అభినయ నర్సరీ నుండి పదవ తరగతి వరకు చదివారని, ప్రస్తుతం మంచిర్యాలలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించడం హర్షించదగ్గ విషయం అన్నారు. తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎందరో అద్భుత విజయాలను సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా స్వామి వారి జాతర, రథోత్సవం



**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్ గ్రామంలో ఉత్తర వాహినిగా ప్రవహించే గోదావరి తీరమున వెలసిన పురాతన ఆలయమైన శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఉత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీనివాసుని రథోత్సవ కార్యక్రమం మరియు జాతర అంగరంగ వైభవంగా జరిగింది. స్వామి వారి రథోత్సవం సుర్జాపూర్ గ్రామంలో పురవీధుల గుండా వెళ్ళి భక్తులకు స్వామి వారు దర్శనమిచ్చరు . నిర్మల్ జిల్లా నుండే కాకుండా పక్క జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మారుమోగింది. స్వామి వారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు . వేద పండితులు చక్రపాణి నరసింహా మూర్తి, కోటపల్లి అనిష్ , కోటపల్లి నితీష్ ల ఆధ్వర్యంలో శేష హెూమం, పూర్ణాహుతి, చక్రతీర్థం, బలిహరణం, తదితర పూజలు నిర్వహించారు . అనంతరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి, స్వామి వారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా సాంకేతిక వృత్తి విద్య... జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా విద్యార్థులకు అధునాతన సాంకేతిక వృత్తి విద్యను అందిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో గల అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సాంకేతిక వృత్తి విద్య కోర్సులను సద్వినియోగం చేసుకొని అభ్యర్థులు స్వయం ఉపాధి పొందాలని తెలిపారు. నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా ఈ కేంద్రాలలో వృత్తి విద్య కోర్సులను అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 9వ తేదీ నుండి చేపట్టనున్న నామినేషన్ల స్వీకరణ, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. మండల, జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికలను 2 విడతలలో నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 16 జెడ్ పి టి సి, 129 ఎం పి టి సి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఈ నెల 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మొదటి విడత ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, 12వ తేదీన నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటయ్యే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా, 13వ తేదీన అప్పీళ్ళ స్వీకరణ, 14వ తేదీన అప్పీళ్ళ పరిష్కరణ, 15వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థిత్వం ఉపసంహరణ, 3 గంటల తరువాత పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ, 23వ తేదీన పోలింగ్, నవంబర్ 11వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతాయని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో నిబంధనలను పాటించాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ఫారంలు, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రచార సంబంధించిన అనుమతులు నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సి.సి. కెమెరాలు, గోడ గడియారాలు, ఓటర్ల జాబితా నిర్వహణ సక్రమంగా ఉండాలని, నామినేషన్ల సమయంలో వీడియోగ్రఫీ ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ సమయంలో అభ్యర్థులు సమర్పించవలసిన అఫిడవిట్లు, ధ్రువపత్రాలు, ఇతర ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో జరగనున్న ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని, నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొమరం భీం వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**కడెం, అక్టోబర్ 8,సూర్య మేజర్ న్యూస్ :** కడెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొమరం భీం 85వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు సతీష్ రెడ్డి మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్ లు స్థానిక నాయకులతో కలిసి కొమరం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు జల్, జమీన్, జంగల్ కోసం పోరాడి, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సమరశంఖం ఊదిన ఆదివాసీ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తన ప్రాణాలను అర్పించిన ఏకైక నాయకుడు కొమరం భీం అని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కడెం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్,ఆత్మ కమిటీ డైరెక్టర్ మేస్రం బాలాజీ,తరి శంకర్,దుర్గం రాజేష్, పడిగెల రాజు, కమలాకర్, ఆదివాసీ నాయకులు ఆనంద్, జగదీశ్, భీంరావ్, జంగ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన విద్యా ప్రమాణాలతో విద్యార్థులకు విద్యాబోధన చేయాలి



### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి


**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ పాఠశాలలలో అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట, రింగన్ గూడా గ్రామాలలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి ఎఫ్.ఎల్.ఎన్., ఎ.ఐ.,ఎ.ఎక్స్.ఎల్. కార్యక్రమాల తమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు. ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీలో విద్యార్థులకు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానంపై అందిస్తున్న శిక్షణపై ఉపాధ్యాయులను వివరాలు అడిగితెలుసుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అకడమిక్ ఎక్సలెన్స్ లో కార్యక్రమ పురోగతి, తరగతి గదిలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. లెర్నింగ్ అవుట్‌కమ్స్ పరీక్షకు పలువురు విద్యార్థులను ఎంపిక చేసి, వారి అభ్యసన ఫలితాలను పరీక్షించారు. మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం రుచి చూసి, పరిశుభ్రత, నాణ్యతా ప్రమాణాలపై పలు సూచనలు చేశారు. ప్రాథమిక విద్య బలోపేతానికి ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేయాలని,ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగు పరచవలసిన అవసరం ఉందని తెలిపారు.



మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో రాజీ పడకూడదని,ప్రతివిద్యార్థికి పౌష్టికాహారం అందేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ కేంద్రంలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే




**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రంలో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎం పి టి సి, జెడ్ పి టి సి స్థానాల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ లతో కలిసి సందర్శించి కౌంటింగ్ చేపట్టే గదులు, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎం పి టి సి, జెడ్ పి టి సి స్థానాల కౌంటింగ్ కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్నందున రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ గదులలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లాలో ఎం పి టి సి, జెడ్ పి టి సి స్థానాల ఎన్నికలు 2 విడతలుగా నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలలో పూర్తి బందోబస్తుతో భద్రపరచడం జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా తమ ఓటును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కడెం, అక్టోబర్ 8,సూర్య మేజర్ న్యూస్ :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని పోలీసులు అన్నారు. కడెం ఎస్సై సాయి సాయికిరణ్ ఆదేశాల మేరకు కడెం మండల కేంద్రంలో ప్రజలకు సైబర్ నేరాల పట్ల పోలీసుల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మొబైల్ వాడుతున్నపుడు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, మొబైల్ ఫోన్ ద్వారా గుర్తు తెలియని వ్యక్తులు వ్యక్తిగత సమాచారం అడిగితే తెలుపవద్దన్నారు. వాట్సాప్ గాని వేరే ఇతర సోషల్ మీడియా యాప్ ల ద్వారా గుర్తు తెలియని మొబైల్ నంబరు నుండి మొబైల్ ఫోన్లకు వచ్చే లింకులను ఓపెన్ చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది సాయి ప్రసాద్,విశాల్,డబ్ల్యూపీసీలు రజిత,ఆకాంక్ష, ప్రజలు ఉన్నారు.



# ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి .. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని



**అసిఫాబాద్,అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్ :**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని, నామినేషన్ల ప్రక్రియ నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, పోలీస్ అధికారులు, ఎన్నికల అధికారులు, జిల్లా పరిషత్, పంచాయతీ శాఖల అధికారులతో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో భాగంగా ఈ నెల 9వ తేదీన జెడ్ పి టి సి, ఎం పి టి సి స్థానాల మొదటి విడత ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్ల స్వీకరణ కొరకు బందోబస్తు, అధికారులు, సిబ్బంది నియామకం ఇతర ఎన్నికల అంశాలకు సంబంధించి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. జెడ్.పి.టి.సి., ఎం.పి.టి.సి. ఎన్నికలు ప్రతి జిల్లాలో రెండు విడతలలో నిర్వహించడం జరుగుతుందని, నామినేషన్ల స్వీకరణలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణ సజావుగా చేపట్టాలని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లు జిల్లా హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండి నామినేషన్ ప్రక్రియ సమీక్షించాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత ఎన్నికలలో 8 జెడ్.పి.టి.సి., 71 ఎం.పి.టి.సి. స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈ నెల 9వ తేదీన నామినేషన్ల స్వీకరణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ అందించడం జరిగిందని, ఎన్నికల నిర్వహణలో వివిధ విభాగాలకు సంబంధించిన నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని చర్యలు




తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## .సిపిఐ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో పోటీ చేస్తుంది

### - సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్.

**బెల్లంపల్లి, అక్టోబర్ 08, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తాండూర్ మండల అత్యవసర మండల





కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ తాండూర్ మండల స్థానిక సంస్థల ఎన్నికలో బరిలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోటీ చేస్తుందని, గతంలో అచ్చులాపూర్ నుంచి 1995లో 2021లో రెండుసార్లు ఎంపీటీసీగా గెలుపొందడం జరిగినది. రేచీని నుంచి 1988లో సర్పంచ్ గా గెలవడం జరిగినది. కిష్టంపేట నుంచి 1995లో సర్పంచ్‌గా గెలవడం జరిగినది. చౌటపల్లి నుంచి 1981లో 1988లో రెండుసార్లు సర్పంచ్‌గా ఒకసారి ఎంపీటీసీగా గెలవడం జరిగినది. ద్వారకాపూర్ నుంచి 1988లో సర్పంచ్ గా 2001లో ఎంపీటీసీగా గెలవడం జరిగినది.కొత్తపల్లి నుంచి 2001లో సర్పంచ్ గా గెలిచామని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తాండూర్ మండలం నుంచి ఎంపీటీసీగా సర్పంచ్ గా వార్డు సభ్యులుగా ఎన్నికల బరిలో నిలిచేందుకు సమావేశంలో తీర్మానం చేశామని ఈ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఐ అభ్యర్థుల కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సాలి గామ సంతోష్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు, బొంతల లక్ష్మీనారాయణ సిపిఐ బెల్లంపల్లి మండల కార్యదర్శి, నరాల ప్రహ్లాద్ సిపిఐ తాండూర్ మండల సహాయ కార్యదర్శి, మలిశెట్టి సత్యనారాయణ సిపిఐ తాండూర్ మండలం సహాయ కార్యదర్శి, పట్టి శంకర్ సిపిఐ తాండూర్ మండల కోశాధికారి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిల్వ కలప స్వాధీనం

**సిరికొండ, అక్టోబర్ 8 సూర్య మేజర్ న్యూస్**

అక్రమంగా నిల్వ ఉంచిన టేకు కలపను స్వాధీనం చేసుకున్నట్లు సిరికొండ సెక్షన్ ఆఫీసర్ చంద్ర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ




ముందస్తు సమాచారం ఆధారంగా పలు ఇండ్లలో తనిఖీలు నిర్వహించగా రూ.32వేల విలువైన కలప స్వాధీనం చేసుకొని కలపను అటవీ శాఖ కార్యాలయానికి తరలించామన్నారు. అక్రమంగా ఇసుక, కలప రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణలో ప్రతి అంశంపై అవగాహన పొందాలి

### - జిల్లా ఆదనప కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**అసిఫాబాద్,అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్ :**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అధికారులకు అందిస్తున్న శిక్షణలో ప్రతి అంశంపై అవగాహన పొందాలని జిల్లా ఆదనప కలెక్టర్ (స్థానిక




సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండల కేంద్రంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమానికి సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఎలాంటి పొరపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఎన్నికల నిబంధనలకు లోబడి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ, ఓటింగ్ ప్రక్రియ, విధులు, బాధ్యతలు, తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లాలో 2 విడతలలో జెడ్ పి టి సి, ఎం పి టి సి స్థానాలకు 2 విడతలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను అధికారుల సమన్వయంతో పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. మొదటి విడతలో 8 జెడ్ పి టి సి, 71 ఎం పి టి సి. స్థానాలకు, రెండవ విడతలో 7 జెడ్ పి టి సి, 56 ఎం పి టి సి స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి చేయూత అందించిన ఫోటోగ్రాఫర్లు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని ధర్మాజీపేట గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ రొడ్డ చందు గత కొన్ని రోజుల క్రితం టాటా మ్యాజిక్ వాహనం ఢీకొని అక్కడికక్కడే మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న యు అండ్ మీ ఫ్రీ వెడ్డింగ్ స్టూడియో మోర్తాడ్ వారు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని, వారికి సాయంగా 5000 రూపాయలను బుధవారం రోజున చందు కుటుంబ సభ్యులకు అందించారు. భవిష్యత్తులో కుటుంబానికి తోడుగా ఉంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసరపు నవీన్, పెద్ది నర్సయ్య గుగ్గిళ్ళ ఎల్లయ్య, మధిరె సతీష్, సల్ల సతీష్, ప్రశాంత్, శ్రీహరి , తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు మోడల్ కళాశాల విద్యార్థులు

**కాసిపేట,అక్టోబర్ 8,సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని తెలంగాణ మోడల్ కళాశాలకు చెందిన ప్రథమ సంవత్సరం విద్యార్థులు అర్జున్, వికాస్ లు రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. నెట్ బాల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఈనెల 9 నుండి 11 వరకు మహబూబాబాద్ లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీల్లో జూనియర్స్ విభాగంలో పాల్గొంటారని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొనే విద్యార్థులను ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్, వ్యాయమ ఉపాధ్యాయుడు పి.శ్రీనివాస్ గౌడ్, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## సత్యమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

**ముధోల్,08అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో సత్యమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపనను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హాజరై విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలను చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆడపడుచులు మంగళ హారతులతో ప్రధాన వీధుల గుండా తిరుగుతూ ఆలయానికి పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. అనంతరం చింతకుంట గ్రామంలో గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పురాతన హనుమాన్ మందిరానికి వెళ్లే మార్గంలో బ్రిడ్జికి ప్రత్యేక నిధులతో పనులను పూర్తి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. హనుమాన్ ఆలయంలో పూజలను చేసి మొక్కులను తీర్చుకున్నారు. దీంతో ఎమ్మెల్యేను చింతకుంట గ్రామస్తులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్,మాజీ జెడ్పిటిసి లక్ష్మి నర్సాగౌడ్, మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేష్, మాజీ సర్పంచ్ లు అనిల్, దత్తు, నాయకులు తాటివార్ రమేష్, జీవన్, ప్రశాంత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి, ఎంపిటిసి నామినేషన్ ఏర్పట్ల పరిశీలన

**కాసిపేట,అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ ఏర్పాట్లను అధికారులు బుధవారం పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో నామినేషన్ ఏర్పాట్లు పరిశీలించారు. చెక్ స్లిప్ ప్రకారం జడ్పీటీసీ ఎన్నికల అధికారి పురుషోత్తం నాయక్, తహసీల్దార్ సునీల్ కుమార్, ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఎంపీటీసీ ఆర్వోలు రాథోడ్ రమేష్, సాంబమూర్తి, ఎంపీవో శేఖ్ సఫ్దర్ అలీ, డీటీ అంజయ్య పర్యవేక్షించారు. కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిడెండెంట్ అల్లూరి లక్ష్మయ్య, సీనియర్ అసిస్టెంట్ ఆకుల లక్ష్మీ నారాయణ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### లెంకల ఓదేలు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో

## పాల్గొన్న నాతరి స్వామి

**బెల్లంపల్లి, అక్టోబర్ 08, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు లెంకల శ్రవణ్ కుమార్ తండ్రి లెంకల ఓదెలు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఓదెలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అరుణ్ వాల్మీకి, డిసిసి ఓబీసీ కో చైర్మెన్ బండి లక్ష్మణ్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బుకాల రంజిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్, రామీల ప్రదీప్ మరియు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిగా

## అదనపు బాధ్యతలు స్వీకరించిన రమాదేవి

**మంచిర్యాల,అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిగా రమాదేవి బుధవారం రోజున పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. రమాదేవి ప్రస్తుతం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులుగా పని చేస్తున్నారు.

సూర్య www.suryaa.com

గురువారం 09 అక్టోబర్ 2025

## రైల్వే అండర్ బ్రిడ్జ్ పనులు వెంటనే
# ప్రారంభించాలని వ్యాపారుల విజ్ఞప్తి

**కాగజ్నగర్, అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్‌నగర్ పట్టణంలోని సంజీవయ్య కాలనీ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జ్ ( ఆర్ యు బి) పనులను తక్షణం ప్రారంభించాలని కోరుతూ కాగజ్ నగర్ పట్టణ మార్కెట్ వ్యాపారస్తులు బుధవారం పట్టణ మున్సిపల్ కమిషనర్ ఏ. రాజేందర్ కి, సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా కి వినతిపత్రం అందజేశారు. వ్యాపారులు మాట్లాడుతూ ఆ ప్రాంతంలో ప్రతిరోజూ వందలాది వాహనాలు, పాదచారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా పాఠశాల



విద్యార్థులు, ఉద్యోగస్తులు, అత్యవసర సేవలకు వెళ్ళే ప్రజలు, మోక్షధామం కు వెళ్ళేవారు అండర్ బ్రిడ్జ్ లేకపోవడం వల్ల అసౌకర్యం ఎదుర్కొంటున్నారని తెలిపారు. అదేవిధంగా, అంబులెన్స్‌లు కూడా సులభంగా రాకపోకలు చేయలేక ప్రాణాపాయం ఏర్పడే పరిస్థితులు కలుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణం అత్యవసరమైందని వారు వివరించారు. అండర్ బ్రిడ్జ్ కు ఆమోదం వచ్చినప్పటికీ ఇంకా పనులు ప్రారంభం కాలేదని, సంబంధిత శాఖలు సమన్వయం చేసుకొని త్వరగా నిర్మాణం చేపట్టాలని వారు కోరారు. బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి అయితే ట్రాఫిక్ సమస్యలు తగ్గి, మార్కెట్ ప్రాంతం, పరిసర కాలనీల ప్రజలకు మంచి సౌకర్యం కలుగుతుందని తెలిపారు. అధికారులు ఈ సమస్యపై సానుకూలంగా స్పందించి, త్వరలోనే రైల్వే అండర్ బ్రిడ్జి పనులు ప్రారంభించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

# ప్రజల బాధలను తీరుస్తున్న పోలీసులు

**కాగజ్ నగర్, అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్నగర్ పట్టణ సమీపంలోని పెద్దవాగు బ్రిడ్జి వద్ద రోడ్డు గుంతలమయం కావడంతో కాగజ్ నగర్ రూరల్ సీఐ కుమార్ సామి, ఎస్సై సందీప్ కుమార్ దగ్గరుండి రోడ్డుకు మరమ్మతులు చేపిస్తున్నారు. ఇటీవల ఈ ప్రాంతంలో




తరచూ ప్రమాదాలు జరుగుతూ ఇటీవలనే బైక్ పై వస్తున్న ఇద్దరు సోదరులలో ఒక వ్యక్తి మృతి చెందగా అతడి సోదరుడు కాలు విరిగి మంచాన పడ్డాడు. ఆర్ అండ్ బి అధికారులు చేయాల్సిన పనిని మానవతా దృక్పథంతో కాగజ్నగర్ రూరల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ దగ్గరుండి రోడ్డు మరమ్మతులు చేపిస్తుండడం పట్ల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

## పర్యావరణ పరిరక్షణలో వన్యప్రాణుల పాత్ర పై
# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**సారంగాపూర్,అక్టోబర్ 8,సూర్య మేజర్ న్యూస్**

పర్యావరణ పరిరక్షణలో వన్యప్రాణుల పాత్ర అంశంపై మండలంలోని స్వర్ణ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు అటవీశాఖ ఉపక్షేత్రాధికారి ఎండి నాజీర్ ఖాన్ తెలిపారు.విద్యార్థులకు పర్యావరణం పట్ల అవగాహన కల్పిస్తూ,పర్యావరణ పరిరక్షణలో వన్యప్రాణుల పాత్ర గురించి అవగాహన కల్పించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు అయన వెల్లడించారు.వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనూష,అటవీ బీట్ అధికారులు వెన్నెల,సుజాత,సంతోష్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కౌంటింగ్ కేంద్రంలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలి

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**కాగజ్నగర్, అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్ :**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రంలో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో




ఏర్పాటు చేసిన ఎం పి టి సి, జెడ్ పి టి సి స్థానాల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ లతో కలిసి సందర్శించి కౌంటింగ్ చేపట్టే గదులు, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎం పి టి సి, జెడ్ పి టి సి స్థానాల కౌంటింగ్ కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్నందున రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ గదులలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లాలో ఎం పి టి సి, జెడ్ పి టి సి స్థానాల ఎన్నికలు 2 విడతలుగా నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల అనంతరం వ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలలో పూర్తి బందోబస్తుతో భద్రపరచడం జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా తమ ఓటును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మురళీగూడ, జిల్లెడ గ్రామ
# ప్రజలకు ఫారెస్ట్ అధికారుల హెచ్చరిక

**సిర్పూర్, అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్:**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ డివిజన్ ఫారెస్ట్ అధికారుల సమాచారం ప్రకారం మహారాష్ట్ర ప్రాంతంలో ఒక తల్లి పులి మరియు పిల్ల పులి తిరుగుతున్నాయి. అవి సమీప అటవీ ప్రాంతాల ద్వారా మురళీగూడ, జిల్లెడ గ్రామాల వైపు రావచ్చని అంచనా వేసి గ్రామ ప్రజలకు సూచనలు చేసిన ఫారెస్ట్ అధికారులు. రాత్రి సమయాల్లో ఇంటి బయటకు వెళ్లకండి. పశు వులను బయట కట్టకుండా ఇంటి వద్ద భద్రంగా ఉంచండి. అడవిలో లేదా పొలాల్లో ఒంటరిగా వెళ్లవద్దు. పులిని గమనించినా దగ్గరికి వెళ్లకండి లేదా ఫోటో తీయడానికి ప్రయత్నించకండి. పులి కదలికలు గమనిస్తే వెంటనే ఫారెస్ట్ అధికారులకు లేదా గ్రామ వాచ్‌మన్‌కి సమాచారం ఇవ్వండని తెలిపారు.

# అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా సాంకేతిక వృత్తి విద్య

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మందమర్రి, అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా విద్యార్థులకు అధునాతన సాంకేతిక వృత్తి విద్యను అందిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో గల అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ ను ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సాంకేతిక వృత్తి విద్య కోర్సులను సద్వినియోగం చేసుకొని అభ్యర్థులు స్వయం ఉపాధి పొందాలని తెలిపారు. నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా ఈ కేంద్రాలలో వృత్తి విద్య కోర్సులను అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 9వ తారీఖు నుండి చేపట్టనున్న నామినేషన్ల స్వీకరణ, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. మండల, జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికలను 2 విడతలలో నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 16 జెడ్పిటిసి, 129 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఈ నెల 9వ తారీఖు ఉదయం 10.30 గంటల నుండి 11వ తారీఖు సాయంత్రం 5 గంటల వరకు మొదటి విడత ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, 12వ తేదీన నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటయే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా, 13వ తారీఖున అప్పీళ్ళ స్వీకరణ, 14వ తేదీన అప్పీళ్ళ పరిష్కరణ, 15వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థిత్వం ఉపసంహరణ, 3 గంటల తరువాత పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ, 23వ తేదీన పోలింగ్, నవంబర్ 11వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతాయని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో నిబంధనలను పాటించాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ఫారములు, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రచార సంబంధించిన అనుమతులు నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సి.సి. కెమెరాలు, గోడ గడియారాలు, ఓటర్ల జాబితా నిర్వహణ సక్రమంగా ఉండాలని, నామినేషన్ల సమయంలో వీడియోగ్రఫీ ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ సమయంలో అభ్యర్థులు సమర్పించవలసిన అపిడవిట్లు, ధ్రువపత్రాలు, ఇతర ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో జరగనున్న ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని, నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవ సంచలన్

**ఖానాపూర్ టౌన్ అక్టోబర్ 8 సూర్య మేజర్ న్యూస్**



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అవిర్భావించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖానాపూర్ పట్టణంలో శతాబ్ది ఉత్సవ సంచలన్ కార్యక్రమం ఖానాపూర్ పట్టణ పూర వీదుల గుండా నిర్వహించారు. ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు గణవేశ వేసుకొని కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పౌష్టికాహారం కిట్ల పంపిణీ

**లక్షెట్టిపేట, అక్టోబర్ 08 :**

టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా దండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 15 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు బుధవారం పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి



డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. మంచిర్యాల జిల్లా టీబీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్ గారి ఆదేశాల మేరకు బ్రోస్ అనే స్వచ్ఛంద సంస్థ అందజేస్తున్న ఫుడ్ బాస్కెట్ లను ఎంపిక చేసిన లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.అలాగే వ్యాధిగ్రస్తులు వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా మందులతో పాటు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో టీబీ సూపర్ వైజర్ సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో కార్మిక సేవా సమితి సభ్యుల ఆపన్న హస్తం
# నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

**మందమర్రి, అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్**

ఆపత్కాలంలో ఉన్న నిరుపేద కుటుంబానికి ఆపన్న హస్తం అందించి ఆటో కార్మిక సేవా సమితి సభ్యులు అండగా నిలిచారు. పట్టణంలోని యాపల్ ప్రాంతంలో నివాసముండే నిరుపేద కుటుంబానికి ఆటో కార్మిక సేవా సమితి సభ్యులు అండగా నిలిచి బుధవారం నిత్యవసర సరుకులు అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. యాపల్ ప్రాంతానికి చెందిన మారేపల్లి నాగరాజు కు బార్య ఇద్దరు కూతుర్లు కాగా, గత 7 నెలల క్రిందట నాగరాజు గుండెపోటుతో మరణించగా కూతుర్లు ఇద్దరు చిన్న వారే కావడంతో ఆ కుటుంబం జీవనోపాధి కోల్పోయింది. పట్టణానికి చెందిన బియ్యాల ప్రవీణ్ కుమార్ – శ్రావణి దంపతుల కూతురు పుట్టిన రోజును పురస్కరించుకొని నాగరాజు కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు ఆటో కార్మిక సేవా సమితి ద్వారా అందజేశారు. ఇదిలా ఉండగా నాణ్యతతో కూడిన నిత్యావసర సరుకులు అందించిన దాతలను, ఆటో కార్మిక సమితి సభ్యుల సేవాదృకృథం హర్శించదగ్గ విషయమని పలువురు అభినందించారు. దాతలు ముందుకు వస్తే పేదలకు మరిన్ని సేవలు అందిస్తామని నేరెళ్ళ వెంకటేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మిక సేవ సమితి చైర్మన్ నేరెళ్ళ వెంకటేష్, వైస్ చైర్మన్ ఏదుల పురం రాజు, డైరెక్టర్ సముద్రాల శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, నందిపాటి రవి, పిట్టల రవీందర్, దుర్గాప్రసాద్, డొనేటర్ నేరేటి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య విద్య కోర్సుకు ప్రవేశం పొందిన సహస్ర

**మందమర్రి, అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని పాలచెట్టు ప్రాంతానికి చెందిన ఆర్ఎంపీ తాటికొండ రవికుమార్ స్రవంతి దంపతుల కూతురు తాటికొండ సహస్ర ఎ కేటగిరీలో ఎంబీబీఎస్ ఉచిత సీట్ సాధించి, సిద్దిపేట సురభి ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్స్ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ ఉచిత వైద్య విద్య కోర్సులో ప్రవేశం



పొందింది. బుధవారం కాళోజి నారాయణ రావు వైద్య విశ్వ విద్యాలయంలో నిర్వహించిన కౌన్సిలింగ్ లో 4796 ర్యాంక్ సాధించి ఉచిత సీట్ సాధించింది. నీట్ పరీక్షలో మంచి ర్యాంక్ సాధించి కౌన్సిలింగ్ ప్రక్రియ ద్వారా ఉచిత వైద్య విద్యను అభ్యసించడానికి ఎంపిక కావడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ఉచిత ఎంబిబిఎస్ సీట్ సాధించిన సహస్ర తండ్రి ఆర్ఎంపీ వైద్యునిగా సేవలందిస్తున్న తరుణంలో కూతురు ఎంబీబీఎస్ సీట్ సాధించడంతో పట్టణంలోని పలువురు ఆర్ఎంపీ లు సహస్రను అభినందించి వైద్యురాలిగా సేవలందించాలని వారు ఆకాంక్షించారు.

## రైట్ కాన్సెప్ట్ మార్కెటింగ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో రూపాంతరం యాత్ర

**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్**

రైట్ కాన్సెప్ట్ మార్కెటింగ్ (ఆర్ సి ఎం) వారి ఆధ్వర్యంలో శనివారం రోజు రూపాంతరం యాత్ర జరగనున్నదని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఆర్.సి.యం మార్కెటింగ్ వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. ఆర్.సి.యం ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను జరుపుకుంటున్నారు.



ఇందులో భాగంగా ఈనెల 11వ తేదీన అనగా శనివారం ఉదయం 8 గంటలకు యోగ తరగతులు, మెగా రక్తదాన శిబిరం, ఆరోగ్యంపై చర్చ కార్యక్రమం జరుపుతున్నట్లు, అనంతరం పట్టణంలోని ప్రధాన వీధుల గుండా రూపాంతరం యాత్ర నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

## బాక్సింగ్ ఫైటర్స్ రెడీ రాష్ట్ర స్థాయికి నిర్మల్ ఉమ్మడి ఆదిలాబాద్ జట్ల ఎంపిక

**నిర్మల్ అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో నిర్మల్ యన్.టి.ఆర్. మినీ స్టేడియంలో అండర్ – 17 బాల బాలికల జోనల్ స్థాయి బాక్సింగ్ క్రీడా ఎంపిక పోటీలు విజయవంతంగా నిర్వహించారు. ఈ పోటీలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తరపున పాల్గొనే జట్టును ఎంపిక చేసారు. ఎంపికైన క్రీడాకారులు హన్మకొండలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ విషయాన్ని ఎస్.జి.ఎఫ్. సెక్రెటరీ రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి డి. భోజన్న, డి.వై.ఎస్.ఓ శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ క్రీడా సంరంభంలో కోచ్‌లు ఎం. శేఖర్, రాజేష్, సి.హెచ్. స్వామీ, క్రీడల కన్వీనర్ ఎన్. సత్తయ్య పీడీ మంజులపూర్,



భూమన్న పీడీ కస్బ, కిషోర్ ఎన్.ఎస్.ఏ, శివానంద్, శ్రీధర్తో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం

**బోథ్, అక్టోబర్ 8. సూర్య మేజర్ న్యూస్:**

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ముందుగా నిర్వహించే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లు స్వీకరణకు సర్వం సిద్ధం చేసినట్లు బోథ్ ఎంపీడీఓ రమేష్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో అనుచరించాల్సిన అంశాలపై బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. గురువారం నుండి మూడు రోజులపాటు నామినేషన్లు స్వీకరణ జరుగు తుందని అన్నారు. నామినేషన్ల ప్రక్రియకు సంబంధించిన సామగ్రి. ఫారాలు రిటర్నింగ్ అధికారులకు అందజేశారు.



## భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**కాగజ్నగర్, అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్:**

భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శు క్లా లతో కలిసి భూభారతి దరఖాస్తుల పరిష్కారం పై డివిజన్ లోని మండలాల తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి గ్రామసభలలో అందిన ప్రతి దరఖాస్తును రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే విధంగా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. పేరు, తండ్రి పేరు, ఇంటిపేరు, విస్తీర్ణం, విరాసత్ పట్టా మార్పిడి, డిజిటల్ సంతకం కొరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తు సమర్పించిన వారు మోకాపై సాగు చేస్తున్నారా అనే విషయాన్ని రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ధారించుకోవాలని, దరఖాస్తులను పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. అనంతరం మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తుల వివరాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్నికల సిబ్బంది కి శిక్షణ కార్యక్రమం

**పెంచికల్పేట్ అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్:**

పెంచికల్పేట్ మండలం లోని ఈ రోజు బుధవారం 08.10.2025 న జిల్లా పరిషత్ పాఠశాల ఎల్కపల్లి పాఠశాల యందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి , స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ గారి



ఆదేశానుసారం పి ఓ మరియు ఏ పి ఓ లకు శిక్షణా కార్యక్రమ%శీ% నిర్వహించడం జరిగింది. అని ఇట్టి కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు, ప్రత్యేక శిక్షణ అధికారి రమేష్ పాల్గొన్నారు. రూట్గా ఆఫీసర్రు పి ఓ మరియు ఏ పి ఓ ల బాధ్యతలు, ఎలక్షన్ నిర్వహించు విధానాలపై పూర్తిస్థాయిలో వివరించారు ఈ కార్యక్రమం లో ఎం పి డి ఓ ఆల్బర్ట్. ఉపాధ్యాయ లు యాదగిరి రాకేష్. శిక్షణ సిబ్బంది పాల్గొన్నారు.

## పాలవాగు పాఠశాల పునఃప్రారంభం

### - విద్యార్థి సంఘం చేత నోట్‌బుక్స్ పంపిణీ

**సిరికొండ, అక్టోబర్ 8 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలంలోని పాలవాగు గ్రామంలో గత కొన్ని నెలలుగా మూసివేసి ఉన్న ప్రాథమిక పాఠశాలను తిరిగి ప్రారంభించారు. ఈ పాఠశాల ప్రారంభానికి సిరికొండ యువసేన ఆధ్వర్యంలో గ్రామస్థులు కృషి చేశారు. గ్రామానికి చెందిన యువకుడు యాదవ్ రావ్ గతంలో విద్యా వాలంటీర్‌గా 20 మంది పిల్లలకు పాఠాలు బోధించేవారు. అయితే కొంతకాలంగా జీతం అందక బోధన నిలిపివేశారు. దీంతో గ్రామంలోని పిల్లలు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో గ్రామస్తులు జిల్లా కలెక్టర్,



ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని కలిసి పాఠశాల పునరుద్ధరణకు విజ్ఞప్తి చేశారు. వారి ప్రతిపాదనను అంగీకరించిన అధికార యంత్రాంగం పాఠశాలకు కొత్త టీచర్‌ను నియమించింది. బుధవారం పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా ఆదివాసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్సిల్స్, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం గౌరవాధ్యక్షులు సిడం నాగోరావ్, అధ్యక్షుడు పేందుర్ మహేంద్ర, ఉపాధ్యక్షుడు మెస్రం నాగేష్, గ్రామ పటేల్ దేవరి మహజన్, గ్రామస్థులు భీంరావ్, యాదవ్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న శ్రీకాంత్ రెడ్డి

### రాష్ట్రస్థాయి నెట్ బాల్ క్రీడా పోటీలకు స్లేట్ విద్యార్థుల ఎంపిక

**జన్నారం, అక్టోబర్ 08, సూర్య మేజర్ న్యూస్:**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 9, 10 తేదీలలో డి.ఎస్.ఎ క్రీడ మైదానంలో నిర్వహించనున్న ఏడవ రాష్ట్రస్థాయి నెట్ బాల్ క్రీడా పోటీలకు మంచిర్యాల జిల్లా తరపున ఆడటానికి జన్నారం స్లేట్ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో భానుచరణ్, అరవింద్, తేజస్వి లు ఉన్నారు. వీరిని స్లేట్ విద్యాసంస్థల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టేట్ ఏనుగు రజిత రెడ్డి, ప్రిన్సిపల్ శిరీన్ ఖాన్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సంతోష్, జ్యోత్స్న, నగేష్, ఉపాధ్యాయులు అభినందించారు.



## మంత్రి పొన్నం ప్రభాకర్ ను పదవి నుండి బర్తరఫ్ చేయాలి

### - మాదిగ హక్కుల దండోరా డిమాండ్

**బెల్లంపల్లి, అక్టోబర్ 08, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలో బుధవారం రోజున కల్లెపల్లి నవీన్ బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు హాజరై మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ మైనార్టీ దివ్యాంగుల సీనియర్ సిటిజన్ థర్డ్ జెండర్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను గత రెండు రోజుల క్రితం జరిగిన సభలో




మంత్రి పొన్నం ప్రభాకర్ కించపరిచేలా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే భేషరతుగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు బేషారత్ గా క్షమాపణ చెప్పాలి, మాదిగ సామాజిక వర్గమును చెందిన మంత్రిని అవమానిస్తే మాదిగ జాతిని కించపరిచినట్లుగా మేము అందరం భావిస్తున్నాము. మంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తికే వివక్ష తప్పలేదు. ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం, మంత్రి పత్రిక ముఖంగా క్షమాపణ చెప్పకపోతే దశలవారీ ఆందోళన కార్యక్రమాలకు రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు చేస్తామని మేధావులు సామాజిక సంఘాలు దళిత సంఘాలు అన్ని వర్గాల సంఘాలు ఈ సంఘటన తీవ్రంగా ఖండించాలని అదే విదంగా మంత్రి సామాజిక సహచర సోదరుడు గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ ఫోటో ను కాళేశ్వరం పుష్కరాల టైమ్ లో ఫ్లెక్స్ పైన పెట్టందుకు మా జాతి మొత్తం ముక్త కంఠముతో కందించిన విషయం మీరు గమనించలేద అని ఈ సందర్భంగా మిమ్మల్ని ప్రశ్నిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో కోళ్ల రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఆకునూరి రాజ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి, గోగర్ల శేఖర్ జిల్లా అధికార ప్రతినిధి, గోగర్ల రమేష్ జిల్లా కార్యదర్శి, తుంగపెల్లి వెంకటేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి, కల్లెపల్లి నవీన్ నియోజకవర్గ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను సన్మానిస్తున్న విశ్వబ్రాహ్మణులు

### ఢీ 20 ఈటీవీ ప్లస్ లో డాన్సర్లుగా నటించిన విద్యార్థులకు సన్మానం

జన్నారం, అక్టోబర్ 08, సూర్య మేజర్ న్యూస్ : ఢీ 20 ఈటీవీ ప్లస్ లో డాన్సర్లుగా నటించిన విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన యశోద వర్షిని, యశోద మోక్షిత్ లను బుధవారం జన్నారంలో అఖిల భారత విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్, జిల్లా గౌరవాధ్యక్షులు గురువయ్య, మండల



అధ్యక్షులు శ్రీరాముల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి వేగండ్ల రవి, కార్యదర్శి లక్ష్మీ నరసయ్య తదితరులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీరాముల గంగాధర్ మాట్లాడుతూ ఈ విద్యార్థులు హైదరాబాద్, మలేషియా, వారణాసి, ఢిల్లీ, హర్యానా, బెంగళూరు, హిమాచల్ ప్రదేశ్ లలో ఎన్నో డ్యాన్స్ ప్రోగ్రాములు చేసి జన్నారం మండల పేరును జాతీయస్థాయిలో తీసుకురావడం హర్షించదగ్గ విషయం అన్నారు. చిన్న వయసులో నృత్య రంగంలో పేరు ప్రఖ్యాతలు గాంచడం అభినందనీయం అన్నారు.